# గ్యారంటీ లేని బిజినెస్

రచన:
శ్రీ బుద్ధిరాజు నరసింహారావు

అతను ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజి ఆఫీసు ముందు బెంచి మీద కూర్చొని ఉన్నాడు.

అతని పేరు శ్రీహరి. అతనికి పాతికేళ్ళుంటుంది. ఆంధ్రా యూనివర్సిటీ గ్రాడ్యుయేటు.

అతనికి ఉన్నది తల్లి, పెళ్ళీడు వచ్చిన చెల్లెలు. మూడేళ్ళ క్రితం తండ్రి ఒక యాక్సిడెంటులో మరణించాడు. దైవకృపవల్ల ఆ సంవత్సరమే శ్రీహరి గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడంవల్ల తనకి తప్పకుండా ఎక్కడైనా సులువుగా పని దొరికిపోతుందనుకున్నాడు.

కాని అతని ఆశలన్నీ అడియాసలైనాయి. కట్టుకున్న ఆశాసౌధాలన్నీ కూలిపోయాయి.

మూడుసంవత్సరాల నుంచీ అతడు వెళ్ళని ఆఫీసంటూ లేదు. రోజు రోజుకీ ఇంట్లో ఆర్థికస్థితి దిగజారిపోతోంది. ఇక త్వరలో ఏపనయినా దొరక్కపోతే, ఏమౌతుందో ఊహించే శక్తి అతనిలో లేదు.

సంవత్సరంక్రితం ఎంప్లాయ్‌మెంటు ఎక్ఛేంజిలో పేరు వ్రాయించుకున్నాడు. కాని ప్రతిఫలం దక్కలేదు.

మొన్ననే అతను పేపర్లో ఒక ప్రకటన చూసాడు. ఒక పెద్ద షుగర్ కంపెనీలో పని క్లర్కుల జాగాలు ఖాళీగా ఉన్నాయి. దరఖాస్తులు ఎంప్లాయ్‌మెంటు ఎక్ఛేంజిద్వారా పంపవలెనని.

ఆ ప్రకటన చూసిన వెంటనే శ్రీహరి ఒక దరఖాస్తు వ్రాసి మొన్ననే ఎక్ఛేంజి అధికారికి పంపించాడు.

దానివిషయమే కనుక్కోడానికి అతను ఈరోజు హాజరయ్యాడు.

ఎంప్లాయ్‌మెంటు ఆఫీసరు ఏదో పనిమీద వెళ్ళినట్లున్నారు. ఒక గంటకిగాని తిరిగి రాలేరు.

బెంచిమీద శ్రీహరితో పాటు మరో కొంతమంది వచ్చి కూర్చున్నారు.

ఆఫీసరు రాగానే శ్రీహరి ముందుగా ఆయన రూమ్ లోకి వెళ్ళాడు. ఇంకొందరు లోపలికి వెళ్ళబోతే డోర్ వద్ద బంట్రోతు ఆపాడు. ఒక్కొక్కరే.... మీరంతా అలా కూర్చోండి, అతను మాట్లాడివస్తే మీరు వెళ్ళుదురుగాని.

తలవంచి ఏదో వ్రాసుకుంటున్న ఆఫీసరుకు శ్రీహరి రాకతో తలెత్తాడు.

'సార్, ఆ షుగర్‌కంపెనీ ఖాళీపనికై దరఖాస్తు....'

'అవును. అయితే ఏం చేయమంటారు? ఆయన అదోలా చూసాడు. ఆ చూపులోవిభావం శ్రీహరికి బోధపడలేదు.

'సార్! నాకు ఉద్యోగం అత్యావసరం సార్. ఎలాగైనా నా దరఖాస్తు పంపండి. లేకపోతే మా అమ్మా, చెల్లెలూ కష్టాల పాలౌతారు....' శ్రీహరి పెదవులు దీనంగా కదిలాయి.

ఆఫీసరు అదోలా నవ్వాడు. 'చూడండి....నావద్దకు వచ్చే ప్రతివ్యక్తి ఇలాగే అంటాడు....కాని, మేము మటుకు చేసేదేముంది?'

'నా దరఖాస్తు తప్పక పంపండి....అదే....'

'అది పంపడం....మీ చేతులో ఉంది!'

'అంటే?'

'అయ్యో, మీకు రేటుకూడా తెలియదా? అయిదు వందలేగా?

'ఏమిటీ. లంచమా....?'

'నాకు కాదు....అలా అనకండి. లంచం కాదు—మీ సంతోషంలో రవ్వంత సంతోషం మాకు కూడా పంచడం. అంతే....

శ్రీహరి పాదాల క్రితం భూమి విరుగుతున్నట్లయింది. పిచ్చివాడిలా చూశాడు.

'ఆ ఉద్యోగం వస్తే ప్రతినెలా అలాంటి అయిదువందలెన్నో ఆర్జిస్తారుకదా? మిస్టర్! అధికంగా ఉపయోగపడే ప్రతివస్తువు ధర పెరుగుతుంది అది సహజమేకదా! అలాగే ఉద్యోగాలకీ రేట్లు పెరిగాయి.

'మీకు అయిదువందలిస్తే....మీరు నా దరఖాస్తు ఆ కంపెనీకి పంపుతారు. అప్పుడు ఆ ఉద్యోగం దొరుకుతుందని గ్యారంటీ మీ రివ్వగలరా?'

'గ్యారంటీయ్యాలా? ఆయన హేళనగా నవ్వాడు. మీరు పిచ్చివారులా ఉన్నారు. ఈ బిజినెస్‌కి గ్యారంటీ ఉండదు.

# ఎ లౌ స్టోరి

రచన:
శ్రీ కె. ఓం శివ

ఆదివారం కావడంవలన నా ఏకైక ఫ్రెండ్ రమేశ్ ఊరు వెళ్ళడంవలన నేను ఆవేళ ఇంట్లోనే ఉన్నాను. బయట ఏదో పరిచితకంఠం విని బయటకు వచ్చాను. ఆమే పేరు చెప్పనే లేదుకదూ! పేరులోనే కాదు. ఆమె నిజంగానే ఒక శాస్త్రేకుడైన శిల్పి చేసిన ప్రతిమలాగే ఉంటుందే. అది ఆమె పేరు ప్రతిమ.

అసలు నాకు ప్రతిమతో పరిచయం బలే విచిత్రంగా జరిగింది. నేను రోజూ ఆఫీసు అయ్యాక హోటల్‌కి వెళ్ళడం అలవాటు. రోజులాగే ఆవేళకూడా హోటల్‌కివెళ్ళి టిఫిన్ ఆర్డరిచ్చాను. అదే హోటల్‌కి ప్రతిమ తన ఫ్రెండ్‌తోకలిసి రావడం, వాళ్ళు డబ్బులువున్న బేగ్ ఎక్కడో వదలి వచ్చామని తెలుసుకోవడం అంతా నా కళ్ళఎదుటే జరిగిపోయింది. వాళ్ళు టిఫిన్‌కి డబ్బులు ఎలా 'పే' చేయాలని చూస్తున్న సమయంలో నేను వాళ్ళ డబ్బులు 'పే' చేయడం అంతా కలలాగ జరిగిపోయింది. ఆ తరువాత ఆమె మళ్ళీ నాకు సినిమా థియేటర్‌లో కనిపించడం, నేను యిచ్చిన డబ్బులకు బదులుగా నాకు డ్రింక్ వగైరా ఇప్పించడం అంతా ఒకసారి జ్ఞప్తికొచ్చాయి.

తరువాత మళ్ళీ ఇదిగో ఇప్పుడే కనిపించడం. ఆమె నన్నుచూచి ఆశ్చర్య పోయింది.

'ఏమిటి? మీరు ఉంటున్నది ఈ యింట్లోనేనా?'

'అవునండి, యిక్కడే ఒంటరిగానే అద్దెకు వుంటున్నాను.'

'మరి ఎప్పుడు పెద్దగా కనిపించరు. ఇది మా ఫ్రెండ్ సూర్యంవాళ్ళ యిల్లే. నేను యిక్కడకు బాగానే వస్తుంటానే....'

'నేను రోజూ ఉదయం ఎనిమిదింటికే ఆఫీస్‌కి వెడతాను, తరువాత మా ఫ్రెండ్‌తోకలిసి రాత్రి తొమ్మిదికిగాని యిల్లు చేరను. ఆదివారం అయితే సరేసరి' అన్నాను, ఆమె నాగదిలోకి ఆహ్వానించాను.

'నాగదిలోకివస్తూ, అబ్బ మీరు బ్రహ్మచారులైనా గదిని చాలా నీటుగా ఉంచారు.' అంటూ నా టేబుల్‌మీద ఉన్న 'మరణ మృదంగం' నవలను చేతిలోనికి తీసుకుంటూ, నాకు ఒకసారి ఈ పుస్తకం ఇస్తారా? ఇది ఎక్కడా దొరకటంలేదు. మీరు బలే సంపాదించారు' అంది.

నేను ఎన్నిసార్లు పలకరించి మాట్లాడినా 'ఆ. ఊ' అంటూ సమాధానం చెప్పిన ప్రతిమేనా, ఈమె. మౌనవ్రతులనుకూడా గలగల మాట్లాడించగలిగిన యండమూరికి ఒకసారి మనస్సులో ధన్యవాదాలు అర్పించుకొన్నాను.

---

మీకు తెలియదేమో - ఏ గ్యారంటి లేనిదే ఇలాంటి ఛాన్సులకై వేయి రెండువేలూ లిచ్చేవారున్నారు. ది ఈజ్ ఒన్లీ! పార్ ఎ ఛాన్స్ మిస్టర్. మీకు లక్కీ వుంటే గెలుపు మీదే. లేకపోతే బిజినెస్‌లో మీరిలాటరు అని సంతోషపడాలి అంతే.

ఇక తను భరించలేక పోయాడు. స్టాపిట్ .... ఇదన్యాయం.... అత్యాచారం.

'ప్లీజ్! గెటావుట్ :'

శ్రీహరి క్రోధావేశాలతో కంపించిపోతూ ఆఫీసరుపై విరుచుకుపడ్డాడు. ఆఫీసరుకు నోటివెంట రక్తం కారింది.

కాపీ లాభం లేకపోయింది. పరిణామం?'

శ్రీహరిని అరెస్ట్ చేసారు.

'అతనిపేరు ఎక్స్చేంజ్ రికార్డులో లేనేలేదు. జబర్దస్తీగా లంచం ఇస్తాను, ఆ షుగర్ కంపెనీకై ఉద్యోగానికి నా పేరు పంపించండన్నాడు. నేను లంచం తీసుకోనంటే హత్య చేస్తానని నాపై విరుచుకుపడ్డాడు' పోలీసులకి ఆఫీసరిచ్చిన స్టేట్‌మెంటది!

---

ఎల్లప్పుడూ.........
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.
ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.